


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
బుధవారం
15-10-2025
పేజీలు: 02



# ప్రశాంత్ కిశోర్ కీలక నిర్ణయం

ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయట్లేదని ప్రకటన చేశారు. అయితే జన్ సురాజ్ పార్టీ తరపున పోటీ చేయబోయే అందరు అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తానని స్పష్టం చేశారు. తాజాగా ఓ మీడియా ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిశోర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాఘోపుర్‌లో తేజస్వీ యాదవ్‌పై పోటీకి మరో అభ్యర్థిని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 14న ఓట్ల కౌంటింగ్ జరుగుతుందని కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.

# రేపు ఏపీలో ప్రధాని పర్యటన
# నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్

ఏపీలో రేపు (గురువారం) ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (బుధవారం) టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నేతలకు పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి. రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా



అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

# ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వ కమిటీ ఏర్పాటు

రాష్ట్రంలోని ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో పాటించాల్సిన నిబంధనల రూపకల్పనకు ఉన్నత విద్యాశాఖ కమిటీని నియమించింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నేతృత్వంలో 13 మందితో కమిటీని ఏర్పాటుచేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో జాతీయ మెంటల్ హెల్త్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సైకాలజిస్ట్, సైక్రియాటిస్ట్, ఎన్‌జీవోలు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉన్నత విద్యామండలి చైర్మన్, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్, ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ సభ్యులుగా ఉన్నారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో విద్యార్థుల నమోదు, వారి పరిరక్షణ, సమస్యల పరిష్కార వేదిక ఉండాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది జూలైలో తీర్పు ఇచ్చింది. అన్ని రాష్ట్రాలు ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై నిబంధనలు రూపొందించాలని, అవి విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని రక్షించేలా ఉండాలని స్పష్టంచేసింది. అందుకు అనుగుణంగా ఇప్పుడు రాష్ట్రంలో నిబంధనల రూపకల్పనకు కమిటీని నియమించారు. పదిహేను రోజుల్లో కమిటీ సిఫారసులతో నివేదికను ప్రభుత్వానికి పంపుతుంది.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ



ఇన్ని రోజుల ఉత్కంఠకు తెరదించింది బీజేపీ అధిష్ఠానం. జూబ్లీహిల్స్ అభ్యర్థిని ప్రకటించింది. గతంలో అక్కడి నుంచి పోటీచేసిన అభ్యర్థే మరోసారి బరిలో ఉంటారని తేల్చి చెప్పింది. జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డిను ప్రకటించిన ఆ పార్టీ. అభ్యర్థి విషయంలో ఆఖరు నిమిషం వరకూ ఉత్కంఠ కొనసాగింది. చివరికి దీపక్‌రెడ్డికే ఛాన్స్ ఇచ్చారు. గతంలోనూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి దీపక్‌రెడ్డి పోటీ చేశారు. ఇద్దరు మహిళా నేతలు కూడా టికెట్ కోసం పోటీ పడినా.. వివిధ సమీకరణాల్ని బేరీజు వేసుకున్నాక దీపక్‌రెడ్డి పేరు ఫైనల్ చేశారు. నామినేషన్లకు ఈనెల 21 వరకూ గడువు ఉంది.. ఇవాళ అభ్యర్థి ప్రకటన రావడంతో ఇక ప్రచారంలో స్పీడ్ పెంచనున్నారు బీజేపీ నేతలు.



# కుర్రాళ్లను పాగల్‌గాళ్లను చేస్తున్న పాయల్

RX100 మూవీ హీరోయిన్ మరోసారి తన పరువాలు చూపిస్తూ సోషల్ మీడియాలో కుర్రవాళ్ల చూపులకు వల విసురుతోంది. ఫస్ట్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఈముద్దుగుమ్మ తర్వాత చకిలపడింది.నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రతో కుర్రాళ్ల హృదయాల్ని గెలుచుకున్న ఈ అమ్మడు ఇప్పుడు తన క్లీవేజ్ పార్ట్ చూపిస్తూ కుర్రాళ్ల హార్ట్ బ్లాస్టర్ చేస్తోంది. పాయల్ రాజ్‌పూజ్ కి టాలీవుడ్‌లో అవకాశాలు వచ్చినప్పటికి సక్సెస్ మాత్రం దరిదాపుల్లోకి కూడా రావడం లేదు.అందుకే సోషల్ మీడియాని అడ్డాగా మార్చుకొని అందాలను ఎర వేస్తోంది. తన హాట్ హాట్ సొగసులు చూపిస్తూ ఫోటోలకు బోల్డ్ లుక్స్‌తో పోజులిచ్చింది. రీసెంట్‌గా ఐరన్ చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ బ్యూటిఫుల్ స్మైల్, కలర్ ఫుల్ డ్రెస్సులో అదరగొట్టింది.హీరోయిన్‌కి ఉండాల్సిన అన్నీ క్వాలిటీస్ ఉన్నప్పటికి ఫస్ట్ సినిమాలో నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర చేయడం వల్లే ఏమో ఆమెను అలాంటి పాత్రలకే పరిమితం చేశారు డైరెక్టర్లు. ఇక కుర్రవాళ్లు కూడా ఆమెను అలాగే అందాలు ఆరబోసే పాత్రల్లో కనిపిస్తేనే చూడాలని ముచ్చటపడుతున్నారు.





# సాయి ధరమ్ తేజ్ 'సంబరాల ఏటిగట్టు' గ్లింప్స్ రిలీజ్

'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ హీరో సాయిదుర్గతేజ్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమాకు రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రైమ్ షో ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. నేడు సాయి ధరమ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా మూవీ నుంచి అతడికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. సాయి తేజ్ ఇందులో బాలీ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. 125కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ కథానాయికగా నటిస్తుండగా. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# చెవిరెడ్డి భాస్కరరెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

మద్యం కేసు వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిల్‌పై సుప్రీంకోర్టు క్లారిఫికేషన్ ఇచ్చింది. మద్యం కేసులో మిగతా నిందితులతో సంబంధం లేకుండా వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిల్‌పై నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకునేంత వరకు ట్రయల్ కోర్టు మిగతా వారి బెయిల్ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. దీంతో హైకోర్టు నిర్ణయంపై సుప్రీంకోర్టులో చెవిరెడ్డి భాస్కరరెడ్డి సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో చెవిరెడ్డి పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ క్రమంలో చెవిరెడ్డి బెయిల్ పై విచారించి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# టెర్రరిస్టులకు భూమ్మీద ఏ చోటూ సురక్షితం కాదు: అమిత్ షా



హర్యానాలోని మనేసర్‌లో జరిగిన నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్ జీ) 41వ రైజింగ్ డే వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, టెర్రరిస్టులకు ఈ భూమ్మీద ఏ ప్రదేశం కూడా సురక్షితం కాదని, ఆపరేషన్ సిందూర్‌తో వారి స్థావరాలు, హెడ్ క్వార్టర్లు, లాంచ్ ప్యాడ్లను నాశనం చేశామని తెలిపారు. దేశంపై దాడి చేసిన ఉగ్రవాదులను మన భద్రతా బలగాలు ఎక్కడ ఉన్నా వదలబోవని, పహల్గాంలో అమాయక టూరిస్టులను చంపిన ఉగ్రవాదులను మన బలగాలు అత్యంత కచ్చితత్వంతో మట్టుబెట్టామన్నారు. టెర్రరిజంపై ఉక్కుపాదం మోపుతున్నామని అమిత్ షా మంగళవార జరిగిన ఈ కార్యక్రమంలో తెలిపారు.

# భారత GDP వృద్ధి అంచనాను పెంచిన IMF




ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ (IMF) 2025-26 సంవత్సరానికి భారతదేశ GDP వృద్ధి అంచనాను 6.6 శాతానికి సవరించింది. అంతకంటే ముందు 6.4 శాతంగా అంచనా వేసింది. 0.2 శాతం పెంపును సూచించింది. బలమైన ఆర్థిక ఊపు భారత ఎగుమతులపై US సుంకాల ప్రభావాన్ని అధిగమించడంలో సహాయపడిందని పేర్కొంది. మంగళవారం విడుదలైన IMF తాజా వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ (WEO) నివేదికలో భాగంగా ఈ అప్డేట్ వచ్చింది. జూలై WEO అప్‌డేట్‌తో పోలిస్తే, ఇది 2025కి పెరిగిన సవరణ, జూలై నుండి భారత్ నుండి దిగుమతులపై US ప్రభావవంతమైన సుంకం రేటు పెరుగుదల, 2026కి తగ్గుతున్న సవరణ కంటే బలమైన మొదటి త్రైమాసికం నుండి క్యారీఓవర్ ఎక్కువగా ఉంది అని నివేదిక పేర్కొంది.

**సుంకాల సవాళ్ల మధ్య వృద్ధి వేగం**

ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది అమెరికా భారతీయ వస్తువులపై కొత్త సుంకాలను విధించే ముందు ఐదు త్రైమాసికాలలో ఇదే అత్యుత్తమ పనితీరును సూచిస్తుంది. IMF పెరుగుదల సవరణ దేశీయ డిమాండ్, తయారీ కార్యకలాపాలు, ప్రభుత్వం నేతృత్వంలోని మూలధన వ్యయంలో స్థితిస్థాపకతను ప్రతిబింబిస్తుంది. ఈ నెల ప్రారంభంలో ప్రపంచ బ్యాంకు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ GDP అంచనాను 6.3 శాతం నుండి 6.5 శాతానికి పెంచింది. భారతదేశం సమీప కాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఉంటుందని పునరుద్ఘాటించింది.

# మహారాష్ట్ర సీఎం ఎదుట లొంగిపోయిన మల్లోజుల



మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ ఎలియాస్ అభయ్ ఉద్యమాన్ని వీడుతున్నట్లు ప్రకటించారు. బుధవారం ఆయనను గడ్చిరోలి పోలీసులు మీడియా ఎదుట ప్రవేశపెట్టగా.. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఎదుట లొంగిపోయారు. మల్లోజుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సీఎం ఫడ్నవీస్ అన్నారు. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ ఇటీవల ఆయన పలుమార్లు లేఖలు రాసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి మహారాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



'కేటీఆర్ కీలక ప్రకటన.. ఫేక్ ఓటర్ల వ్యవహారంలో

# పెద్ద మలుపు!

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఓటు చోరీ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో, ఈ అంశంపై కేటీఆర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్ని మార్గాలు ప్రయత్నించినా గెలవబోయేది మాత్రం బీఆర్ఎస్‌నే అని ధీమా వ్యక్తం చేశారు.కేటీఆర్ తెలిపిన వివరాల ప్రకారం —— గత అసెంబ్లీ ఎన్నికల్లో 3 లక్షల 75 వేల ఓటర్లు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆ సంఖ్య 3 లక్షల 98 వేలుగా పెరిగిందని, కేవలం కొన్ని నెలల్లో 23 వేల ఓట్లు ఎలా పెరిగాయి? అని ప్రశ్నించారు. ఆయన ఈ వివరాలతో చీఫ్ ఎలెక్షన్ ఆఫీసర్‌కు పూర్తి ఆధారాలతో వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.అంతేకాకుండా, కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ ఓటర్ ఐడీలు పంచడం సీరియస్ అంశమని అన్నారు. ''ఓటర్ ఐడీలు పంచే అధికారం అతనికి ఎవరు ఇచ్చారు?'' అని ప్రశ్నిస్తూ, ఎన్నికల అధికారులు ఆ ఐడీలు ఫేక్ అని నిర్ధారించారని, అతనిపై కేసు కూడా నమోదు చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు.అదేవిధంగా, కేటీఆర్ పేర్కొన్నట్లు, ఈ ఫేక్ ఓటర్లలో మైనర్లు కూడా ఉన్నారు. ఉదాహరణగా, సంస్కృతి అపార్ట్మెంట్‌లో 43 మంది ఓటర్లు ఉన్నట్లు రికార్డుల్లో ఉన్నప్పటికీ, అక్కడి నివాసితులు ''వాళ్లెవరూ ఇక్కడ ఉండరని'' చెప్పారని తెలిపారు.




తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న

# ఉప ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ

తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం రెండో రోజు మరో 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు నామినేషన్లు వేసిన వారి సంఖ్య 21కి చేరినట్లు రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం వెల్లడించారు. రెండో రోజు నామినేషన్లు వేసిన వారిలో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారని ఆయన తెలిపారు. మంగళవారం పత్రాలు సమర్పించిన వారిలో పాట పార్టీ తరపున ఎం. వెంకట్ రెడ్డి, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి మహమ్మద్ మన్సూర్ అలీ, శరంజీవి పార్టీకి చెందిన జాజుల భాస్కర్, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ నుంచి ఎల్. చంద్రశేఖర్ వంటి వారు ఉన్నారు. సోమవారం నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవగా, ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థుల తరపున నామినేషన్లు దాఖలు చేయకపోవడం గమనార్హం. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్‌లో మరణించడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్‌ను బరిలోకి దించింది. బీజేపీ తన అభ్యర్థిని ఒకటి రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంది. 2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్, కాంగ్రెస్ అభ్యర్థి, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్‌పై 16,337 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆయన గుండెపోటుకు చికిత్స పొందుతూ మరణించారు. దాంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నినిక అనివార్యమైంది. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉంది. 22న నామినేషన్ల పరిశీలన, 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు.

బ్లాక్ డ్రెస్‌లో

# అందాల సెగలు

అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.సీతారామం మూవీతో టాలీవుడ్ అభిమానుల ఫేవరెట్ అయిపోయింది ఈ బ్యూటీ. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని వరసగా సినిమా ఆఫర్స్ అందుకుంది. తర్వాత ఫ్యామిలీ స్టార్, హాయ్ నాన్న పలు సినిమా చేసి తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.బుల్లితెరపై సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకొని,సిల్వర్ స్క్రీన్ పైకి అడుగు పెట్టి తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. హాయ్ నాన్న సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ, ఫ్యామిలీ స్టార్ మూవీతో ఫ్లాప్ అందుకుంది. ఇక ఈ మూవీతో ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కోలీవుడ్ చక్కేసింది ఈ చిన్నది.



# కేరళ ఆస్పత్రిలో కెన్యా మాజీ ప్రధాని మృతి

కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగ .. కేరళలో కన్నుమూశారు. ఎర్నాకుళం జిల్లాలోని కూత్తకూళంలో ఉన్న ఆయుర్వేదిక కంటి ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. క్యాంపస్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఆయనకు గుండెపోటు వచ్చింది. ఆయన వయసు 80 ఏళ్లు. ఇవాళ ఉదయం 9 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు శ్రీధరీయం ఆయుర్వేదిక్ ఐ హాస్పిటల్ అండ్ రీసర్చ్ సెంటర్ పేరన్కొన్నది. గత అయిదు రోజుల నుంచి ఆయన ఆ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనతో పాటు ఆయన కుమార్తె, పర్సనల్ డాక్టర్ ఉన్నారు. కెన్యా రాజకీయాల్లో రైలా ఒడింగాకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ఆయన 2008 నుంచి 2013 వరకు ప్రధానిగా పనిచేశారు. ఆయుర్వేదిక కంటి ఆస్పత్రిలో గతంలో ఆయన



కుమార్తె చికిత్స తీసుకున్నది. ఆమె కంటిచూపు మెరుగైన నేపథ్యంలో అదే ఆస్పత్రిలో మాజీ ప్రధాని ఒడింగా కూడా చికిత్స తీసుకుంటున్నారు. మాజీ ప్రధాని రైలా ఒడింగా మృతి సమాచారాన్ని ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్(ఎఫ్ఆర్ఆర్ఓ) ఆఫీసుకు తెలియజేశారు. అయిదుసార్లు ఆయన దేశాధ్యక్ష పదవి కోసం పోటీపడ్డారు. కానీ ఒక్కసారి కూడా నెగ్గలేదు.

తగ్గిన అమెరికా పాస్‌పోర్ట్ పవర్..

# టాప్ 10 నుంచి తొలిసారి ఔట్!

కొన్ని దశాబ్దాలుగా బెస్ట్ పాస్‌పోర్ట్‌గా ఉన్న అమెరికా పాస్‌పోర్ట్ ఇప్పుడు దాని స్థాయిని తగ్గించుకుంది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ కొత్త ర్యాంకింగ్స్‌లో అమెరికా మొదటిసారిగా టాప్ 10లో చోటు కోల్పోయింది. 2014లో ఇండెక్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అమెరికా పాస్‌పోర్ట్ ఇప్పుడు మలేషియాతో సమానంగా 12వ స్థానానికి పడిపోయింది. అమెరికా పౌరులు ఇప్పుడు 227 దేశాలలో 180 దేశాలకు వీసా లేకుండా లేదా వీసా-ఆన్-అరైవల్‌లో ప్రయాణించవచ్చు.

**పెరిగిన ఆసియా దేశాల ఆధిపత్యం..**

2025 తాజా ర్యాంకింగ్‌లో సింగపూర్ 193 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని అందిస్తూ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత దక్షిణ కొరియా 190 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని కలిగి ఉంది. జపాన్ 189 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని కలిగి ఉన్నాయి. ఈ సూచిక అంతర్జాతీయ వాయు రవాణా సంఘం (IATA) నుండి వచ్చిన డేటా ఆధారంగా రూపొందించారు.

**అమెరికా పాస్‌పోర్ట్ ఎందుకు వీక్ అయింది?**

అనేక దేశాలలో వీసా విధానాలలో మార్పుల కారణంగా US పాస్‌పోర్ట్ తగ్గుదల ఏర్పడింది. ఏప్రిల్‌లో బ్రెజిల్ USను దాని వీసా-రహిత జాబితా నుండి




తొలగించగా, చైనా కూడా USను దాని కొత్త వీసా-రహిత కార్యక్రమం నుండి మినహాయించింది. పాపువా న్యూ గినియా, మయన్మార్, సోమాలియా, వియత్నాం ఇటీవలి నిర్ణయాలు యాక్సెస్‌ను మరింత తగ్గించాయి. అమెరికా పాస్‌పోర్ట్ బలం తగ్గడం కేవలం ర్యాంకింగ్‌కు సంబంధించిన విషయం మాత్రమే కాదు, ప్రపంచ చలనశీలత, మృదువైన శక్తి సమతుల్యతలో మార్పుకు సంకేతం. సహకారం, బహిరంగతను పెంచుతున్న దేశాలు ముందుకు సాగుతున్నాయి, పాత ప్రభావాన్ని అంటిపెట్టుకుని ఉన్న దేశాలు వెనుకబడిపోతున్నాయి అని హెన్లీ అండ్ పార్టనర్స్ చైర్మన్ క్రిస్టియన్ హెచ్ కాలిన్ అన్నారు.

కవల పిల్లలను చంపి

# తానూ ఆత్మహత్య చేసుకున్న తల్లి



కవల పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న తల్లి ఘటనలో వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు. కవల పిల్లలలో ఒకరికి సరిగ్గా మాటలు రావడం లేదని తల్లిని నిత్యం వేధించిన తండ్రి. ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనిల్ కుమార్(30)తో, హైదరాబాద్‌లో స్థిరపడిన సాయిలక్ష్మి(27)కి మూడేళ్ల క్రితం వివాహం జరగగా, వీరికి కవల పిల్లలు. కవల పిల్లలలో ఒక కూతురు, ఒక కొడుకు కాగా.. కొడుకుకి మాటలు సరిగ్గా రావడం లేదని నిత్యం భార్యను బాధ్యురాలిని చేస్తూ వేధించిన అనిల్. కుమారుడిని తీసుకొని సాయిలక్ష్మి పలు ఆసుపత్రులు తిరగగా.. ఆమె తల్లిదండ్రులు నచ్చజెప్పినా మారని అనిల్ కుమార్. దీంతో అనిల్ వైజాగ్‌కి వెళ్ళడానికి సోమవారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లగా, అప్పుడే వీడియో రికార్డ్ చేసి దారుణానికి ఒడిగట్టిన సాయిలక్ష్మి. ఆయన మారడు, అందుకే కష్టమైనా పొరపాటు చేస్తున్నా.. నేను లేనప్పుడు పిల్లలు ఉండడం అనవసరం, నాతో వచ్చిన పిల్లలు నాతోనే పోవాలి అని వీడియో రికార్డ్ చేసిన భార్య. తర్వాత నిద్రిస్తున్న ఇద్దరు పిల్లలను దిండుతో అదిమి చంపి, వారు నివసిస్తున్న 4వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న సాయిలక్ష్మి. సాయిలక్ష్మి తండ్రి ఫిర్యాదు మేరకు భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసి ఫిర్యాదు చేస్తున్న పోలీసులు.

గిరిజన మహిళపై హత్యాచారం..

# నిందితుడి అరెస్ట్

మెదక్ జిల్లాలో కూలీ పని ఇప్పిస్తానని నమ్మించి గిరిజన మహిళను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి హత్యాచారం చేసిన ఘటనలో పాత నేరస్తుడు ఫకీర్ నాయక్ పోలీసులకు పట్టుబడ్డాడు. అక్టోబర్ 13న తనకు ఎలాగూ జీవిత ఖైదు పడుతుందని తెలిసి, అంతకుముందే తన కోరిక తీర్చుకోవాలనే దురుద్దేశంతో ఈ ఘోరానికి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. మహిళను రాత్రంతా చెట్టుకు కట్టేసి, అక్కడే నిద్రించిన ఫకీర్ నాయక్‌ను సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలోనూ పలు హత్యాయత్నం, అత్యాచారం కేసుల్లో ఫకీర్ నిందితుడిగా ఉన్నాడు.





నాగర్ కర్నూల్ టెన్నికైట్ అసోసియేషన్

# నూతన అధ్యక్షుడిగా ఆంజనేయులు ఏకగ్రీవం

తెలంగాణ టెన్నికైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాకేష్ అగ్రవాల్, పిఎస్. వెంకటేష్ ఆదేశాల మేరకు, ఈనెల 13న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతన టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కె. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా మాదవాచారి, కోశాధికారిగా సి. రాములులను ఏకగ్రీవంగా నియమించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం వారికి గుర్తింపు పత్రాన్ని అందజేసి, సన్మానించి అభినందించారు.